



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :161 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 15 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :161 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 15 FEBRUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*


## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

**వల్లభనేని వంశీ అరెస్ట్ పై తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్**

- గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్
- తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్వీట్ చేసిన జగన్
- అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారంటూ ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ పై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. వంశీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి స్థానం లేకుండా పోయిందని విమర్శించారు. తీవ్ర అధికార దుర్వినియో గానికి పాల్పడుతూ, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని జగన్ సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. "మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వ్యవహారంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అ త్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వాళ్లు ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసు పెట్టించారంటూ ఓ దళిత యువకుడు సాక్షాత్తు జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చి అధికార పార్టీ కుట్రను

వివరాలు 2లో..

# స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివాళ్లనైనా ముంచేస్తారు

**అమరావతిలో టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం**

**ఎమ్మెల్సీ ఎన్నికలు, టీడీపీ కార్యకర్తల సంక్షేమం తదితర అంశాలపై చర్చ**

**నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వెల్లడి**



**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న టీడీపీ నేతలతో అమరావతిలో సమావేశం అయ్యారు. నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, చింతమనేని ప్రభాకర్, అశోక్ బాబు, కేఎస్ జవహర్ లతో సమావేశం అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, టీడీపీ కార్యకర్తల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వ్యాఖ్యానించారు. ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని చంపి ఇప్పుడు కొత్తదారులు వెదుకుతున్నారని విమర్శించారు. అబద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం అని వివరించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేస్తారని, నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు వాళ్లు అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. దాడులు, విధ్వంసాలు, హత్యలు అటవిక పాలనలోనే జరుగుతాయని స్పష్టం చేశారు. తాము ప్రజాస్వామ్యవాదులం అని, తాము చట్టబద్ధంగానే పరిపాలన సాగిస్తామని అన్నారు.






## ఎడిటర్ వ్యూ

# ఎగుమతులతో భారత్ చరిత్ర

భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు.ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది. భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శు క్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరగుతున్నాయని స్పష్టం చేశారు.విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు.'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది.ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది.మనదేశం నుంచి పెట్రోలియం, రత్నాలు, వ్యవసాయ రసాయనాలు, చక్కెర భారీగా ఎగుమతి అవుతున్నాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదు సంవత్సరాలుగా ఈ విభాగాలు ప్రపంచ మార్కెట్లలో తమ వాటాను పెంచుకున్నాయి. 2018?2023 మధ్య ఎలక్ట్రికల్ వస్తువులు, న్యూమాటిక్ టైర్లు, ట్యాప్లు, వాల్వ్లు, సెమీకండక్టర్ పరికరాల ఎగుమతులు పుంజుకున్నాయి.2023లో పెట్రోలియం ఎగుమతులు 84.96 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2018లో 6.45 శాతంగా ఉన్న భారతదేశ మార్కెట్ వాటా గత ఏడాది 12.59 శాతానికి పెరిగింది. 2018లో 16.27 శాతంగా ఉన్న రత్నాల గ్లోబల్ షిప్‌మెంట్‌లలో దేశం వాటా గత ఏడాది 36.53 శాతానికి పెరిగింది. ఇది 1.52 బిలియన్ డాలర్ల ఎగుమతులతో దేశాన్ని అగ్రస్థానానికి చేర్చింది.

# వల్లభనేని వంశీని కస్టడీకి తీసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

వంశీని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించామని... నేరం చేసిన ఎవరైనా తప్పించుకోలేని విధంగా టెక్నాలజీ ఉందని తెలిపారు. కేసు విచారణలో ఫోన్ కాల్స్, సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఏ కారు ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడకు వెళ్లింది? అనేది టెక్నాలజీ ద్వారా క్లియర్ గా తెలిసిపోతుందని అన్నారు. వంశీ కేసుపై టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని తెలిపారు. వల్లభనేని వంశీపై కస్టడీ పిటిషన్ ఫైల్ చేస్తామని... పోలీస్ కస్టడీకి తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ప్రస్తుతం వల్లభనేని వంశీ విజయవాడ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వంశీ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలను పేర్కొన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వంశీ బెదిరించినట్టు తెలిపారు. వంశీకి చట్టాలపై గౌరవం లేదని పేర్కొన్నారు.

# టారిఫ్ ల విషయంలో తగ్గేదు

- మొదటి పేజీ తరువాయి

తక్కువలకు చోటులేదు' అని చెప్పారు. ఈ విషయంలో తగ్గేదేలేదని, మిత్ర దేశమే అయినప్పటికీ భారత్ కు ఈ విషయంలో మినహాయింపు ఇవ్వలేమని అన్నారు. విదేశాల నుంచి తాము చాలా ఎక్కువ పన్నులు ఎదుర్కొంటున్నామని ట్రంప్ వివరించారు. తన మొదటి టర్మ్ లో ఈ విషయంపై ఆయా దేశాలతో సంప్రదింపులు జరిపినా ఎలాంటి రాయితీ పొందలేకపోయామని ట్రంప్ గుర్తుచేశారు. దీంతో పరస్పర పన్నులు విధించాలని నిర్ణయించినట్లు వివరించారు. ఇకపై అమెరికాకు విదేశాల అధిక సుంకాల బాధ తప్పుతుందని చెప్పారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీకి కొన్ని గంటల ముందే ట్రంప్ ఈ రెసిప్రోకల్ టారిఫ్ ల ఫైలుపై సంతకం చేశారు. అమెరికా వస్తువులపై ఏ దేశమైనా ఎంత పన్ను విధిస్తుందో అంతే మొత్తంలో ఆయా దేశాలపై అమెరికా పన్ను విధిస్తుందని స్పష్టం చేశారు. అమెరికా ప్రజలకు సంబంధించినంత వరకు ఇది సరైన చర్యేనని సమర్థించుకున్నారు. యూరప్ దేశాలు, చైనా తమపై అత్యధిక పన్నులు విధిస్తున్నాయని ట్రంప్ చెప్పారు. చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నాయని, దీనిపై అమెరికా ఏమాత్రం సంతృప్తిగా లేదని వివరించారు. తాను అధికారంలోకి రాకముందు చైనాపై అమెరికా ఎలాంటి పన్ను విధించేది కాదని, తన మొదటి టర్మ్ లో చైనాపై పది శాతం పన్ను విధించానని ట్రంప్ గుర్తుచేశారు.

# రాకేష్ చౌదరి మృతిచెందడం నన్ను కలచి వేసింది

- మొదటి పేజీ తరువాయి

మృతి చెందడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిం దని తెలిపారు. "ఏనుగుల దాడిలో మరణించిన కందులవారిపల్లె డిప్యూటీ సర్పంచి రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు ఉండవల్లి నివాసంలో నన్ను కలిశారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉండే రాకేష్ చౌదరి మృతి చెందడం నన్ను కలచివేసింది. రాకేష్ చౌదరి మృతి పార్టీకి తీరనిలోటు. పార్టీ పటిష్టత కోసం ఆయన ఎంతో కృషి చేశారు. రాకేష్ చౌదరి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చాను" అని లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఫొటోలను కూడా పంచుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు... సమన్వయకర్తలను నియమించిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

మార్చి 3వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో కూటమి పార్టీలు ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి.

ఎన్నికలకు ముందు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించారు.

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జనసేన సమన్వయర్తలు వీరే:

రాజమండ్రి - యర్నాగుల శ్రీనివాసరావు
కాకినాడ - తుమ్మల రామస్వామి
అమలాపురం - బండారు శ్రీనివాసరావు
నరసాపురం - చన్నమల్ల చంద్రశేఖర్
ఏలూరు - రెడ్డి అప్పలనాయుడు
మచిలీపట్నం - బండి రామకృష్ణ
విజయవాడ - అమ్మిశెట్టి వాసు
గుంటూరు - నయబ్ కమల్
నరసరావుపేట - వడ్రాణం మార్కండేయ బాబు

# రేవంత్ కు విద్యారంగంపై అవగాహన లేదు

**పెన్ పవర్ డెస్క్:**అన్ని రంగాలను నాశనం చేసినట్టే విద్యారంగాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి విద్యారంగంపై కనీస అవగాహన కూడా లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గురుకులాల్లో ప్రవేశం కోసం ఒక్క సీటుకు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడేవారని... రేవంత్ హయాంలో పరిస్థితి తలకిందులయిందని అన్నారు. గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 40 వేల సీట్లకు 80 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో 30కి పైగా ప్రతిభ పాఠశాలలను నెలకొల్పారని... ఆ పాఠశాలల నుంచి ఎంతో మంది ఇంజినీర్లు, డాక్టర్లు వచ్చారని... రేవంత్ హయాంలో ఆ పాఠశాలలను రద్దు చేసే కుట్ర జరుగుతోందని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. మెడికల్ కాలేజీల్లో ఎస్సీ విద్యార్థుల ఫీజులను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని విమర్శించారు. గురుకులంలో చదివిన రజక కులానికి చెందిన నందిని బ్యాడ్మింటన్ లో నేషనల్ గేమ్స్ లో బంగారు పతకాన్ని సాధిస్తే... రేవంత్ ప్రభుత్వం ఆమెకు ఎలాంటి ప్రోత్సాహకం ప్రకటించలేదని దుయ్యబట్టారు. బీసీ విద్యార్థిని అయినందుకే ఆమెను

పట్టించుకోలేదా? అని ప్రశ్నించారు. తక్షణమే నందినికి కోటి రూపాయల నజరానా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఒక గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తే... వీరితో పాటు టీన్యూస్ రిపోర్టర్ పై కూడా కేసులు పెట్టారని విమర్శించారు. ఆ ఇద్దరు విద్యార్థినులను కూడా పీఎస్ లో 2 గంటల సేపు విచారించారని చెప్పారు. చదువుకోవాల్సిన విద్యార్థినులను పీఎస్ లో పెడతారా? అని మండిపడ్డారు.

# ఈ దాడితో లబ్ధి పొందింది ఎవరు..?

- మొదటి పేజీ తరువాయి

అమరవీరులకు సంతాపం తెలియజేస్తున్నారు. తాజాగా, ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దీనిపై స్పందించారు. 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన 40 మంది జవాన్లకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. ఆ జవాన్ల త్యాగాన్ని ఈ దేశం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. "దేశ చరిత్రలో ఇదొక బ్లాక్ డే. ఈ దుర్ఘటన జరిగి ఆరేళ్లు అవుతోంది. ఈ దాడితో ఎక్కువగా లబ్ధి పొందింది ఎవరు? దాడులకు సంబంధించి విచారణలో ఏం తేలింది? భద్రత వైఫల్యం పట్ల ఎవరు బాధ్యత తీసుకున్నారు? కాంగ్రెస్ పార్టీ అడిగిన ఈ ప్రశ్నలకు బీజేపీ నుంచి ఇప్పటికీ సమాధానం లేదు. పుల్వామా దాడిపై శ్వేతపత్రం అడిగితే విడుదల చేసే దమ్ము కేంద్రానికి లేదు" అని షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

# తిరుమల కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ తొలిరోజు విచారణ

- మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. నెయ్యి కల్తీ చేయాలని ఎవరైనా మీకు చెప్పారా? అని ప్రశ్నించారు. బోలేబాబా డెయిరీ నుంచి తిరుపతికి తీసుకువచ్చిన నెయ్యి ట్యాంకర్లలో ఎంత శాతం కల్తీ కలిసిందని సిట్ అధికారులు ప్రశ్నించారు. భారీ స్థాయిలో కోరినంత నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం లేకపోయినా... ఎందుకు టీటీడీ ప్రతిపాదనకు సరేనన్నారని ప్రశ్నించారు. ఏఆర్ డెయిరీ రాజశేఖర్ తో ఎప్పటి నుంచి పరిచయం ఉంది? కల్తీ నెయ్యి సరఫరా చేసి ఎంత కమీషన్ పొందారు? మీకు సపోర్ట్ చేసిన రాజకీయ నేత ఎవరు? అని సిట్ అధికారులు ప్రశ్నించారు.

# అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు... కూటమి ప్రభుత్వ నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. ముఖ్యంగా, రాజధాని ప్రాంత ప్రజలతో మమేకమైన వారిని ఎంపిక చేయాలని నిర్ణయించారు.

నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని, సీఎం లేదా సీఎంవో నామినేట్ చేసినవారిని నియమించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. నామినేషన్లతో పాటు నైపుణ్యం, అర్హత, స్థాయి ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈ బ్రాండ్ అంబాసిడర్ల నియామకం ఏడాది కాలానికి వర్తించనుంది. అంతర్జాతీయ నగరంగా అమరావతిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం ఈ కార్యాచరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు.

# అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేశారు

- మొదటి పేజీ తరువాయి

ఈ అంశంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. మరో మంత్రి సవిత మాట్లాడుతూ... టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం, కేసు పెట్టిన వ్యక్తిని బెదిరించడం, కిడ్నాప్ చేయడం వంటి చర్యలు దారుణమని అన్నారు. చంద్రబాబు భార్య భువనేశ్వరిని అసెంబ్లీలో అవమానించారని మండిపడ్డారు. ఆనాటి సీఎం జగన్ అసెంబ్లీలో పైశాచిక ఆనందం పొందారని మండిపడ్డారు. మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని... దీనికి పురాణాలే సాక్ష్యమని చెప్పారు. తల్లిని, చెల్లిని వాడుకుని వదిలేశారని, బాబాయ్ పై గొడ్డలి వేటు వేశారని అన్నారు. అమరావతి మహిళలపై దాడులు చేయించారని మండిపడ్డారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

- మొదటి పేజీ తరువాయి

బట్టబయలు చేశాడు. దాంతో తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటికి వస్తున్నాయని తట్టుకోలేక, దాన్ని కూడా మార్చేసేందుకు చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు. వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి బెదిరించడం కరెక్టేనా? ఈ కేసు సుప్రీంకోర్టు దృష్టిలో ఉంది. సుప్రీం ఆదేశాలతో దిగువ కోర్టు ఈ కేసును విచారిస్తోంది. అలాంటప్పుడు పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటికి వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరికి జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తుండడం అధికార దుర్వినియోగం కాదా?" అంటూ జగన్ ప్రశ్నించారు. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కల్యాణ మంటపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ ను టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి, తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం అని జగన్ పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్ల మంది ప్రజలు చూశారు... మరి చర్యలు ఎవరిపై తీసుకోవాలి?" అని ప్రశ్నించారు.

"చంద్రబాబు గారూ...

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు మా పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేస్తున్నారు... మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటున్నారు... మీరు తగిన మూల్యం చెల్లించక తప్పదు" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# మంత్రి సంధ్యారాణి గన్ మన్ సస్పెన్షన్

- మొదటి పేజీ తరువాయి

ఎస్కార్ట్ వాహనంలో రమణ రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. నిన్న ఉదయం తన రైఫిల్ ను జిల్లా కేంద్రంలో అప్పగించారు. అయితే బుల్లెట్లు ఉన్న మేగజీన్ ను మాత్రం అప్పగించలేదు. విజయనగరం సమీప గ్రామానికి చెందిన రమణ... వ్యక్తిగత పనులపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద గల డాక్యుమెంట్ రైటర్ వద్దకు వెళ్లారు. ఆ సమయలో తన చేతిలో ఉన్న సంచిని కిందపెట్టి, పనిలో పడిపోయారు. ఆ తర్వాత చూస్తే సంచి కనిపించలేదు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బ్యాగ్ కోసం గాలిస్తున్నారు. సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు బ్యాగ్ ఆచూకీ లభించలేదు.


# ఎమ్మెల్యే బాలకృష్ణకు ప్రత్యేక ఆహ్వానం బొజ్జల



శ్రీకాళహస్తి పెన్ పవర్ ఫిబ్రవరి 14.హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసిన సుధీర్ రెడ్డి హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే బాలకృష్ణని కలిసి అధికారిక ఆహ్వానము అందజేశారు . ఈ విధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాలకు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, ఉత్సవాలకు హాజరై స్వామి వారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే కోరారు

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# వైఎస్ఆర్ జిల్లాకు "నీతీ ఆయోగ్" అత్యుత్తమ పురస్కారం



- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 3 కోట్ల కేటాయింపు

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప, జనవరి 14 :** ఆకాంక్షిత జిల్లాలలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం "నీతీ ఆయోగ్" ద్వారా అత్యుత్తమ పురస్కారంతో రూ. 3 కోట్లను కేటాయించిందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శు క్రవారం తెలిపారు.

ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో.. ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను.. శుక్రవారం జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించగా... అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం.

జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వల్ల ఈ పురస్కారం జిల్లాను వరించింది. కాగా.. ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ, జిల్లా పరిపాలన యంత్రాంగం నిబద్ధత.. ఈ ప్రతిభా పురస్కారానికి ప్రధాన తార్కాణంగా చెప్పవచ్చు.

అంతేకాకుండా జిల్లాలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వంటి ఫలితాల కారణంగానే ఈ విజయం సాధ్యమైంది.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి నాయకత్వంలో జిల్లా ఆర్థిక రాబడులను పెంచే లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని రంగాల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి.. మెరుగైన ఉపాధి అవకాశాలను సృష్టించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వం నీతీ ఆయోగ్ ద్వారా ప్రకటించిన రూ. 3 కోట్ల కేటాయింపును జిల్లాలోని యువతకు ఉపాధి కల్పన, యువ పారిశ్రామిక వేత్తల (స్టార్టప్) లను, వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, స్థిరమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించడానికి సద్వినియోగం చేయడం జరుగుతుంది.

జిల్లా ఆర్థిక ప్రగతిలో.. నీతీఆయోగ్ అవార్డు ఒక మైలురాయిగా, ప్రేరణగా గుర్తింపు నిచ్చింది. రానున్న రోజుల్లో జిల్లాలో సామాజిక, ఆర్థిక పురోభివృద్ధిని సాధించడానికి జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేసేందుకు జిల్లాను సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి వైపు పురోగమనంలో ముందుకెళ్లడానికి తోడ్పడనుంది.

# దేశం గర్వించదగ్గ నేత... దామోదరం సంజీవయ్య



జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**దేశంలోనే ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రిగా యావత్ భారతావనికే స్ఫూర్తి**

**ఘనంగా దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి మహోత్సవం**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్,కడప, ఫిబ్రవరి 14 :** దళిత కుటుంబంలో జన్మించి.. ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన దామోదరం సంజీవయ్య యావత్ భారత దేశానికే ఆదర్శం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 జయంతి వేడుకలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జేసీ అదితి సింగ్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లేశ్, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ అనిత, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతీ లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన నిష్కళంక, నిస్వార్థ, నిరడంబరా నేత దామోదరం సంజీవయ్య అని ప్రశంశించారు. దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఒక దళిత కుటుంబంలో జన్మించి అత్యున్నత పదవులను అధిరోహించడం భారత దేశం మొత్తం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి మన రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు జిల్లా కేంద్రానికి సమీపంలోని పెద్దపాడు గ్రామంలో 1921 జనవరి 14న జన్మించారన్నారు. అతి చిన్న వయసులో (38 ఏళ్లలో) దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా 1960 జనవరి 11న భాధ్యతలు స్వీకరించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భారత ప్రజాస్వామ్య చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. లక్ష్య సాధనతోనే.. ఉన్నత స్థానాన్ని అధిరోహించగలరని, కులం, మతం, వర్గం ఇవేవీ... ప్రతిభకు ప్రమాణికాలు కావని తెలిపారు. దేశంలోనే వృద్ధులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా కూడా ఆయన ప్రసిద్ధికెక్కారన్నారు. రాష్ట్ర మంత్రిగా ఆయన సుపరిపాలనానుభవాన్ని గుర్తించిన ప్రభుత్వం వివిధ శాఖలకు ఆయనకు మంత్రిగా బాధ్యతలను రెట్టింపు చేసిందన్నారు. ఇలా అంచెలంచెలుగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన నాయకుడుగా దామోదరం సంజీవయ్య దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ.. అట్టడుగు వర్గ ప్రజలపై వివక్షత అధికంగా ఉన్న ఆ రోజుల్లో అస్పృశ్యత వేళ్లూనుకుని ఉన్న ఆ రోజుల్లో.. ఉన్నత పదవిని అధిరోహించి పరిపాలన చేసే అవకాశం దామోదరం కు దక్కిందంటే.. ఆయనలో సుగుణాలు, సౌమ్య శీలత, నిరాడంబర తత్వం, విద్యా, వివేకం, ఉన్నత ఆశయం, లక్ష్య సాధన, నాయకత్వ లక్షణాలే.. కారణం అన్నారు. ఆయన ఆయన జీవితం దళిత సామాజిక వర్గానికే కాకుండా.. యావత్ భారతవనికే ఆదర్శం అన్నారు.

ఎస్సి కార్పోరేషన్ డైరెక్టర్ అనిత మాట్లాడుతూ... నేటి విద్యార్థులు మన దేశ స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవకులనందించిన ప్రతి ఒక్కరినీ స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. మానవ విలువలకు పెద్దపీట వేసిన దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని, ఆయన దళిత.ప్రజల మేల్కొలుపుకు ఆదర్శ మూర్తి ఆన్నారు.

కార్యక్రమంలో ముందుగా.. వేదికను అలంకరించిన ప్రముఖులు, ప్రత్యేక అతిధులు దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. తదనంతరం..

జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనా గీతంతో... సభ కొనసాగింది.

కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులు, కలెక్టరేట్ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది, దళిత నాయకులు, పలువురు విద్యార్థులు తదితరులు హాజరైయ్యారు.

# కడపలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి.









అందరినీ ఆప్యాయంగా పలకరించిన మన జననేత పర్యటన ,

**కడప బ్యూరో పెన్ పవర్. ఫిబ్రవరి 14.** రోజు కడప నగరంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో

మేడా రఘునాధ్ రెడ్డి కన్వెన్షన్‌లో ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులు లక్ష్మీ మౌనిక, సుధీర్ కుమార్ రెడ్డిలను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి .

ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాషా ,కడప ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి , కడప నగర మేయర్ కే.సురేష్ బాబు , రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి , ఎమ్మెల్సీలు రామ సుబ్బారెడ్డి , రమేష్ యాదవ్ , బిసి గోవింద్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి , కురుముట్ల శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.







# రెవెన్యూ సిబ్బందిపై క్రమ శిక్షణ చర్యలు

**కడప కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్.**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్. కడపవైయస్సార్ జిల్లా, ఫిబ్రవరి 14:**

జిల్లాలో నాలుగు డివిజన్ల పరిధిలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది పై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతాయని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రెవెన్యూ సంబంధిత విషయాలు,మ్యుటేషన్, తదితర సమస్యలు పరిష్కరించడంలో ఆర్ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు అందిన మేరకు ఈ క్రింది తెలిపిన 20 మంది సచివాలయ రెవెన్యూ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. వారిపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

1.బద్వేల్ మండలం, తిప్పనపల్లి సెక్రటేరియట్, విఆర్ఓ సాలమ్మ

2. చక్రాయపేట మండలం,సురభి సెక్రటేరియట్, సర్వేయర్ విజయ్ కుమార్

3. దువ్వూరు మండలం, దువ్వూరు, వీఆర్వో కే మునిస్వామి

4. దువ్వూరు మండలం, ఇడమదాక,విఆర్ఓ టి. హరి యాదవ్

5. జమ్మలమడుగు మండలం ,బి బొమ్మపల్లి, వీఆర్వో ఏ భీమన్న

6. కడప మండలం, మామిళ్ళపల్లి,విఆర్ఓ ఎస్ జహీర్ అబ్బాస్

7. కడప మండలం, హుక్కాయిపల్లి,విఆర్ఓ శ్రీనివాసులు

8. కలసపాడు మండలం, ఇ.రామాపురం, వీఆర్వో ఎ కొండయ్య

9. కలసపాడు మండలం, పిడుగుపల్లి, విఆర్ఓ ఆనందరావు

10. కలసపాడు మండలం, పిడుగుపల్లి, ఆర్ఐ కె చంద్రశేఖర రావు

11. కమలాపురం మండలం, కోగటం, ఆర్ఐ అర్జున్

12. కమలాపురం మండలం, లేతపల్లి, విఆర్ఓ బి చిన్న వెంకట రామన్న

13. మైదుకూరు మండలం, ఆదిరెడ్డిపల్లి, విఆర్ఓ బి మధు డేవిడ్

14. మైలవరం మండలం, తలమంచి, పట్నం వీఆర్వో టి ఓబులేసు

15 రాజుపాలెం మండలం, టంగుటూరు,వీఆర్వో సరళ

16. వల్లూరు మండలం, వల్లూరు, వీఆర్వో ఖాజా మొహిద్దీన్

17. వేంపల్లి మండలం,రామిరెడ్డిపల్లి, విఆర్ఓ ఓభయ్య

18. ఒంటిమిట్ట మండలం, మంటపంపల్లి, విఆర్ఓ వై శ్రీనివాసులు

19. వేంపల్లి మండలం, కథలూరు, సర్వేయర్ కె బ్రహ్మయ్య


20. వేంపల్లి మండలం, వేంపల్లి, సర్వేయర్ పి బ్రహ్మకుమారెడ్డి.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు గోడ పత్రిక ఆవిష్కరించిన విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి ప్రఖండ.



**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, ఫిబ్రవరి 14:**ఈ నెల 19 వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించబోయే శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకులకు సంబంధించి స్థానిక శిశు మందిర్ పాఠశాల లో జిల్లా సమావేశం నిర్వహించారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి భరణి కృష్ణ పాల్గొని కార్యక్రమానికి మార్గనిర్దేశం చేసారు అనంతరం విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి ప్రఖండ నాయకులూ, కార్యకర్తలు గోడ పత్రికని ఆవిష్కారించారు. ఈకార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి భరణి కృష్ణ ప్రఖండ సంయోజక్ శశాంక్ కుమార్, కార్యకర్తలు సతీష్, సురేష్,సుబ్రహ్మణ్యం,హేమంత్,కిషోర్,తదితరులు పాల్గొన్నారు.ల

## వీర జవాన్లకు ఇవే మా వందనాలు .



**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 14 పెన్ పవర్ ప్రతినిధి:**రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొగిలి మునుస్వామి యాదవ్ వీర మరణం పొందిన జవాన్లకు శుక్రవారం ఆరే గ్రామంలో తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు పుల్వామా ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు ఇవే మా వందనాలు నీ మరణం వృదాగా పోదు .
నీ త్యాగం ఈ నేల మరువదు . మన భద్రత దళాలు చూపించిన ధైర్య సాహసాలు వారి తెగువ తరతరాలకు స్ఫూర్తిగా, తీసుకుని, ధైర్యాన్నిస్తూనే ఉంటాయి
జై ఇండియన్ ఆర్మీ జైహింద్ .మునస్వామి యాదవ్
రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి%డ% కే వి బి పురం మండలం క్లస్టర్5 ఇంచార్జి ఆయన నినాదాలు చేస్తూ తన ప్రగాఢ సంతాపాన్ని ఈ సందర్భంగా ఆయన వెంట సుమారు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## పుల్వామ అమర సైనికులకు ఘన నివాళి



**టౌన్ రిపోర్టర్ గూడూరు,పెన్ పవర్,ఫిబ్రవరి 14.**భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో గూడూరు స్థానిక జెడ్పి బాలుర హైస్కూల్ నందు పుల్వామా ఘటనలో అమరులైన సైనికులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14 న పుల్వామాలో పాకిస్తాన్ తీవ్రవాద సంస్థ ఆత్మహుతి బాంబు దాడిలో 40 మంది భారత సైనికులు అమరులైనారని అన్నారు. ప్రతి విద్యార్థి యువత వాళ్ళ ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్లాలని ప్రతి ఒక్కరు కూడా దేశభక్తి తో దేశానికి సేవ చేయాలనీ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాలుర హై స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ దామోదర్, బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్, బీజేవైఎం నగర అధ్యక్షులు కార్తీక్,ప్రణయ్,నవీన్,కిరణ్,ప్రదీప్ విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రతి గ్రామపంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలి.



**కలసపాడు ఫిబ్రవరి 14 పెన్ పవర్.** కలసపాడు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్య తీసుకుని సంబంధిత సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో మహబూబ్ భీ తెలిపారు. శుక్రవారం గ్రామంలో పరిశుభ్రతపై సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ, మరియు మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఎరుపు పసుపు ఆకుపచ్చ ఇలా మూడు రకాలైన బుట్టలను ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబంలో తడి చెత్త పొడి చెత్త మరియు హానికరమైన వస్తువులను వేసేందుకు ఉపయోగించాలని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఈ కార్యక్రమాలను ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసి ప్రజలందరికీ అవగాహన కల్పించేలా ర్యాలీలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఈవో పిఆర్డి మురళీమోహన్, ఎంఈఓ మస్తాన్ వల్లి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఫోటో ఐటమ్... సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మహబూబ్బీ .

# స్వర్గీయ సంజీవయ్య ఆదర్శప్రాయుడు.





**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప ఫిబ్రవరి 14.** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్

- **కాంగ్రెస్ దళిత పక్షపాతి.**
- **డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**
- **రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి**

మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య నిరాడంబరుడు,నిజాయితీ పరుడని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు.
.శుక్ర వారం వేంపల్లి లో స్వర్గీయ సంజీవయ్య 104 వ జయంతి ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.
.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సంజీవయ్య అసలు సిసలు కాంగ్రెస్ వాది అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు.
.సంజీవయ్య గొప్ప పరిపాలనా దక్షుడు.రాజాజీ,ప్రకాశం పంతులు,బెజవాడ గోపాలరెడ్డి,నీలం సంజీవ రెడ్డి గార్ల మంత్రి వర్గాలలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు.
.నెహ్రూ,శాస్త్రి,ఇందిరా గాంధీ గార్ల మంత్రి వర్గాలలో కేంద్ర మంత్రి గా పని చేశారు.
.38 సంవత్సరాల అతి చిన్న వయసులో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయ్యారు.
.51 సంవత్సరాల చిన్న వయసులో స్వర్గస్తులైనప్పటికీ రాష్ట్ర,దేశ రాజకీయాలలో చెరగని ముద్ర వేశారు.
.కాంగ్రెస్ దళిత పక్షపాతి అని చెప్పేటందుకు సంజీవయ్య ఉదంతమే చక్కటి నిదర్శనం.
.65 సంవత్సరాల క్రితమే దళితు డైన సంజీవయ్యను పెద్ద రాష్ట్ర మైన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు ముఖ్య మంత్రి గా చేయడమే కాకుండా, ఏ.ఐ సి.సి అధ్యక్షుని చేసింది.
.విద్య,ఉద్యోగాల లో,రాజకీయాలలో దళితులకు రిజ ర్వేషన్లు కల్పించింది.
.యస్.సీ సబ్ ప్లాన్ కు చట్ట బద్ధత కల్పించింది.
.యస్.సీ కార్పొరేషన్ కు సమృద్ధిగా నిధులు విడుదల చేసి స్వయం ఉపాధి పథకాలను భారీ ఎత్తున అమలు చేసింది.
యస్సీ హాస్టళ్లను,గురుకుల పాఠశాలలు నెల కొల్పిందని తులసి రెడ్డి వివరించారు.
.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వేమా రాజా,వేమయ్య,వెంకటేష్, మహబూబ్ బాషా, రవి, రమణ,నాగరాజు, మదార్,వినయ్,బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.
ప్రేమికుల రోజు ప్రేమ అనే రెండు అక్షరాలు ఈ సృష్టికి మూలాధారం
ఒకరి సుఖాన్ని మరొకరు కోరుకునే పవిత్రమైన ప్రేమ ఉండాలి.
అంతే తప్ప కపట ప్రేమ, కల్తీ ప్రేమ, కర్కశ ప్రేమ, ఉన్మాద ప్రేమ, వ్యామోహ ప్రేమ వద్దని తులసి రెడ్డి అన్నారు
ప్రేమించి పెళ్లి చేసుకోవచ్చు .పెళ్లి చేసుకొని ప్రేమించవచ్చు ఏదైనా జీవితాంతం ప్రేమికులుగా ఉండడం ముఖ్యం

# అర్జీల పరిష్కారానికి జవాబుదారిగా పనిచేయాలి





- **జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
- **బద్వేల్,కడప రెవెన్యూ డివిజన్ల పరిధిలోని రెవెన్యూ అధికారులకు రెవెన్యూ చట్టాలపై అంశాలపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప. వైయస్సార్ జిల్లా,ఫిబ్రవరి 14:** రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పరిష్కారానికి పూర్తి బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో బద్వేల్,కడప రెవెన్యూ డివిజన్ల పరిధిలోని రెవెన్యూ అధికారులకు రెవెన్యూ అంశాలు వివిధ చట్టాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.... జిల్లాలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో 80% పైగా రెవెన్యూ సమస్యల పైనే వస్తున్నాయని అన్నారు. ఇందుకు సంబంధించి కడప బద్వేలు ఆర్డిఓ రెవిన్యూ డివిజన్లో పరిధిలోని సర్వేయర్లు, వీఆర్వోలు డిప్యూటీ తహసిల్దారులు, తహసిల్దార్లకు రెవెన్యూ అంశాలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆయా మండలాల పరిధిలో తహసీల్దారులు కూడా కార్యాలయ సిబ్బందితో రెవెన్యూ సమస్యలపై వర్క్ షాప్ నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మండలాల్లో ఆయా గ్రామాలకు సంబంధించి వచ్చిన అర్జీలు అన్నింటినీ పరిశీలించి ఏ అంశాలకు సంబంధించిన అర్జీలు వచ్చాయో క్రోడీకరించుకోవాలని సూచించారు. అలాగే పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులు, రీసర్వే లో వచ్చిన అర్జీలను పరిశీలించి డూప్లికేట్ అర్జీలు లేకుండా చూసుకోవాలన్నారు. అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. గ్రామస్థాయిలో గుర్తించిన అర్జీలను పరిష్కరించడానికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు వారంలో నాలుగు రోజులు విజిట్ చేసి పూర్తి అవగాహనతో పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు.జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రతి ఒక్క మండల స్థాయి అధికారులపై మోనిటరింగ్ ఉంటుందని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ ఓ ఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు,చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు.
జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి నుంచి రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, రీ సర్వే, గ్రామసభలు ఫ్రీ హోల్డ్ భూములపై మోనిటరింగ్ చేస్తున్నారని అందుకు అనుగుణంగా జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలన్నారు. ఆయా మండలాలు గ్రామాల స్థాయిలోనే అర్జీలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.
అంతకుముందు కమలాపురం తహసిల్దార్ శివారెడ్డి... రెవెన్యూ చట్టాలపై, పిపిటి ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ అధికారులకు వివరించారు.
ఈ సమావేశంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్,బద్వేల్ ఆర్డీవో చంద్ర మోహన్, కడప, బద్వేల్ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు,వీఆర్వో లు,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.







**ముక్కారూపానంద రెడ్డి.**
**చైర్మన్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ.**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప ఫిబ్రవరి 14.**పుల్లంపేట, ఓబులువారిపల్లి మండలం లోని 3,02,000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధ్యులకు అందించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి గారు మరియు ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్
లిబాధ్యుల ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను అధించిన ముక్కా వరలక్ష్మి ,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్
లిఓబులవారిపల్లి మండలం, ముక్కవారి పల్లి పంచాయతీ సంజీవపురం గ్రామానికి చెందిన చింత ప్రభావతి కి హాస్పిటల్ నందు చికిత్స కొరకు ముందస్తు గా 60000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం...సిఎంఆర్ఎఫ్ చెక్కను ప్రభావతి కుటుంబ సభ్యులకు అందజేసిన ముక్కా వరలక్ష్మి ,మరియు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్
లిపుల్లంపేట మండలం టీ కమ్మపల్లి గ్రామానికి చెందిన నేలపాటి సాంబయ్య కూతురు తీక్షిత పేరున 80000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం... సిఎంఆర్ఎఫ్ చెక్కను సాంబయ్య కుటుంబ సభ్యులకు అందజేసిన ముక్కా వరలక్ష్మి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్
లిఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లి గ్రామానికి చెందిన కృష్ణవేణి 162000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం... సిఎంఆర్ఎఫ్ చెక్కను కృష్ణవేణి కుటుంబ సభ్యులకు అందజేసినముక్కా వరలక్ష్మి గారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్
లిపేదలకు ఎప్పుడు అండగా మన అందరి కూటమి ప్రభుత్వం ఉంటుంది అని తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లి ఈ కార్యక్రమం లో కకూటమి నాయుకులు. గ్రామ ప్రజలు పాల్కొన్నారు.



## విద్యలో సాంకేతికత శిక్షణలో ఉత్తమ ప్రతిభ

- ఊరందూరు పాఠశాల టీచర్ కు ప్రశంసా పత్రం




**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 14.** శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు కూనాటి సురేష్ మరోసారి తన ప్రతిభను చాటారు. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిష్ఠ జాతీయ స్థాయి రిసోర్స్ పర్సన్ల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విద్యలో సాంకేతికత, ఇంటరాక్టివ్ ఉపకరణాల ఉపయోగం, సైబర్ నేరాల వలలో పడకుండా విద్యార్థులను రక్షించడం, అగ్యూమెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ, ఎనర్జైజింగ్ టెక్స్ట్ బుక్స్, విద్యార్థులలో 21వ శతాబ్ద నైపుణ్యాలను సాధించడం, సాంకేతిక మూల్యాంకన సాధనాలను రూపొందించడం, కాపీరైట్ చట్టాలు, సోషల్ మీడియా వాడకం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో సురేష్ ఉత్తమ ప్రతిభను కనబరచి ప్రశంసలందుకున్నారు. అంతేకాదు జాయింట్ డైరెక్టర్ అమరేంద్ర బెహరా నుంచి ప్రశంసా పత్రం కూడా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీఈఆర్టీ ప్రొఫెసర్ డాక్టర్ ఏంజెల్, డాక్టర్ రాజ్వేల్, ఇందుకుమార్, జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి రిసోర్స్ పర్సన్లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## భూ ఆధార్ ( రైతు గుర్తింపు సంఖ్య)

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి రైతుకు ఒక విశిష్టమైన మంజూరు చేయరున్నారు




**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప ఫిబ్రవరి 14.** ప్రయోజనాలు :
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలు సులువుగా పొందవచ్చు.
పీఎం కిసాన్ నగదు సులువుగా పొందవచ్చు.పిఎం కిసాన్ రిజిస్ట్రేషన్ లేదా సమస్య ఉంటే సులువుగా క్లియర్ అవుతాయి.అన్నదాత సుఖీభవ పథకం పొందవచ్చు. పెట్టుబడి రాయితీలు పొందవచ్చు ఎరువులపై రాయితీలు పొందవచ్చు పంటల బీమా పథకానికి సులువుగా నమోదు చేసుకోవచ్చు. పంటలకు కనీస మద్దతు ధర పొందవచ్చు పంటల రుణాలు పొందవచ్చు వివిధ రకముల వ్యవసాయ అనుబంధ రంగాల సేవలు పొందవచ్చు. . యంత్ర పరికరాల కొనుగోలు పై సబ్సిడీ పొందవచ్చు సూక్ష్మ సేద్యంపై రాయితీలు పొందవచ్చు ఇన్పుట్ సబ్సిడీ పొందవచ్చు కిసాన్ క్రెడిట్ సదుపాయం పొందవచ్చు వ్యవసాయ సేవలను తక్కువ ఖర్చుతో తక్కువతో రైతులకు ప్రభుత్వం అందించవచ్చు. సహాయం చేయాల్సిన సహాయం అందాల్సిన రైతుల డేటాను త్వరగా కనిపెట్టవచ్చు ఖచ్చితమైన డేటా ఉండటం వలన ఎటువంటి కొత్త సేవలు కొత్త పథకాలు అందించాలన్న సులువు అవుతుంది..

## అమర వీరులకు నివాళులు





**పెన్ పవర్ కడప ఫిబ్రవరి 14.**పుల్వామా అమరవీరులకు నివాళులులి వైయస్సార్ కడప జిల్లా కాజీపేట మండలం లోని పునీత లారెన్స్ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం 2019 ఫిబ్రవరి 14 న జేషే మహమ్మద్ కు చెందిన ఉగ్రవాదులు భారత భద్రతా హెచ్ ఎన్ ఎన్ బలగాలపై అత్యంత ఘోరమైన దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో మృతి చెందిన 40 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లను స్మరించుకుంటూ,
జోహార్లు అర్పిస్తూ మనఊరు సేవా సమితి వారు పూనీత్ లారెన్స్ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం మన ఊరు సేవా సమితి అధ్యక్షుడు శీలం శ్రీనివాసులు రవికుమార్ ఉదయ్ సాయి శంకర్ నిర్వహించారు.

## గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లో ప్రపంచ రేడియో దినోత్సవం

**టౌన్ రిపోర్టర్ గూడూరు, పెన్ పవర్ 14**:గూడూరు లోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లో ప్రపంచ రేడియో దినోత్సవం నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెల్లూరు రెడ్ ఎఫ్ఎమ్ విభాగం అధిపతి రాము మరియు ఆర్. జె బీ.ఎం.కే ,ఆర్. జె బాను పాల్గొన్నారు. రాము మాట్లాడుతు ప్రపంచ రేడియో దినోత్సవం, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న జరుపుకుంటారు. ఈ థీమ్ వాతావరణ మార్పుల గురించి కీలకమైన సమాచారాన్ని వ్యాప్తి చేయడం మరియు పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడంలో రేడియో పాత్రను నొక్కి చెబుతుంది. కమ్యూనిటీలలో చేరడానికి మరియు ప్రతిచోటా ప్రజల గొంతులను గుర్తించడానికి రేడియో చాలా బాధ్యత వహిస్తుందని అన్నారు.రెడ్ ఎఫ్ఎమ్ బృందం ఆర్. జె బీ.ఎం.కే ,ఆర్. జె బాను విద్యార్థుల కి రేడియో ప్రసారాలు ప్రత్యేక కార్యక్రమాలు, ఇంటర్వ్యూలు మరియు చర్చలు రేడియో ప్రాముఖ్యతను తెలియజేస్తాయి.ఈ కార్యక్రమం నందు పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ వి.రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జె వి భాస్కర్ మరియు ఇ. సి. ఇ విభాగాధిపతి డా. వై. నీరజ ఈ ఈవెంట్ గురించి విద్యార్థులు కు మరికొన్ని విషయాల గురించి




తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, ఈవెంట్ కో ఆర్డినేటర్ యం.దివ్య వాణి , ఏ.ఓ కొండారెడ్డి అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 16న జరగబోవు మెగా జాబ్







**మేళా ఏర్పాట్లను పరిశీలించిన**
**టిడిపి పోలిట్ బ్యూరో రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి.**

**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 14.** కడప నగరంలో ఈనెల 16వ తేదీన నిర్వహించబోయే మెగా జాబ్ మేళా ఏర్పాట్లను శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో పొలిట్ బ్యూరో సభ్యులు%ద% కడప జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస రెడ్డి పరిశీలించడం జరిగింది, అలాగే సి డా ప్ సిబ్బందిని ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.
జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజనం,నీరు అన్ని రకాల వసతులు అందించవలసిందిగా సిబ్బందిని కోరడం జరిగింది.


## సీఎం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గౌడ సంక్షేమ సంఘ నాయకులు



**టౌన్ రిపోర్టర్ గూడూరు,పెన్ పవర్,ఫిబ్రవరి 14.**
రాష్ట్ర ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీల్లో భాగంలో కల్లు గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10% రిజర్వేషన్లు కేటాయించి అమలు పరచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు జిల్లా గౌడ సంక్షేమ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. గూడూరు లో 28 గౌడ కుటుంబీకులతో కలిసి ఏర్పాటు చేసుకున్న మద్యం షాపును ఆర్భాటంగా గౌడ సంఘీయుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని ఆ క్రమంలో కూటమి ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఉపాధి కల్పించడం యెంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షులు బిజినెని రాజశేఖర్ గౌడ్,ఉపాధ్యక్షులు కేతే నారాయణస్వామి గౌడ్,లీగల్ అడ్వైజర్ ఉదయగిరి మోహన్ గౌడ్,తాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చిట్టెం శ్రీనివాసులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంజీవయ్య గారికి "భారతరత్న" ప్రకటించాలి:సంగటి మనోహర్.

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ ఫిబ్రవరి 14.** ఆ రోజుల్లో 1950 కి పూర్వం నిమ్న కులాలు, తెగలు, జాతులు, వర్ణాలు, వర్గాలు సహా శూద్రులు.. ఎటువంటి చదువులు, ఆస్తులు, అంతస్తులు, హక్కులు, అవకాశాలు, అధికారాలు, సంపదతో పాటు గుర్తింపు, గౌరవం చివరికి మంచి నామధేయాలు, బట్టలుకూడా ధరించరాదు, పెట్టుకోరాదు మరియు కలిగియుండరాదు అన్న అమానవీయ నియమాలు, నిర్బంధాలు, కట్టుబాట్లు కఠినంగా ఉన్న ఆ రోజుల్లో, కాలంలోనే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, రాయలసీమ ప్రాంతం, కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, నల్లపాడు గ్రామంలో అక్షరజ్ఞానం తెలియని అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టి, అంచెలంచెలుగా విద్య, వివేకం మరియు విజ్ఞానం సముపార్గించి.. మద్రాస్ న్యాయకళాశాల నుంచి.. న్యాయపట్టాపొంది.. సమాజంలోని ఎందరినో ముఖ్యంగా అప్పటికే ""రాజ్యాంగసభ సభ్యులైన సర్దార్ నాగప్ప""లాంటి నిమ్న జాతి, మరికొందరు ఉన్నత జాతి" ప్రముఖులను విశేషంగా ఆకర్షించి.. వున్న అతికొద్ది అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగపెట్టుకొని.. రాష్ట్ర, ప్రాంత మరియు దేశ విశాల ప్రయోజనాలకు నిస్వార్థ, నిజాయితీ, నిష్కల్మష మరియు నిరాడంబరత బుద్ధితో పనిచేసిన ఘనమైన చరిత్ర మాన్యులు, గౌరవనీయులు, పెద్దలు, శ్రీ "దామోదరం సంజీవయ్య గారిది.
ఆ మహానుభావుడు ఎన్నో ఉన్నత పదవులను అవలీలగా అధిరోహించి.. పదవులకు వన్నెతెచ్చిన మరో ఘనత కూడా దక్కించుకున్న గొప్ప వ్యక్తి, వ్యక్తిత్వం. అంతేకాదు.. ముందుచూపు, దూరదృష్టి మరియు దార్శనికత కలిగిన వ్యక్తి, శక్తి కూడా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా మరియు వివిధ రాజకీయ పదవులను సైతం నిర్వహించి.. సమాజ, దేశ హితం కోసం ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత కూడా ఆయనకే చెందుతుంది.
సమాజంలోని పేదలు సహా అన్ని వర్గాల పట్ల సానుభూతితో నడుచుకున్న వ్యక్తులలో ఈయన అగ్రగణ్యుడనే చెప్పొచ్చు.
ఈయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఎన్నో, ఎన్నెన్నో పథకాలను ముఖ్యంగా 5.00 లక్షల పైబడి ఎకరాల ప్రభుత్వ భూమిని పంచిన చరిత్ర, అలాగే ఇవాళ పేదలు తీసుకుంటున్న సామాజిక పెన్షన్ ఆయన గారి మస్తిష్కంలో నుంచి పుట్టిందే. అవినీతి నిరోధక శాఖ కూడా ఆయనే ప్రవేశ పెట్టడం జరిగింది. ఇంకా కాపు, బలిజ మరియు ఒంటరితెలగ సామాజిక వర్గాలకు హితోధికంగా అండగా నిలిచిన చరిత్ర. ఇన్ని రకాల నిస్వార్థ సేవలు అందించిన మహత్తరమైన, మహోన్నతమైన గొప్ప వ్యక్తి, శక్తి సేవలను గుర్తించి.. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం.. ఆయన ""జయంతి"" అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వ ఉత్తర్వు వెలువరించడం.. నిజంగా ముదావహం, సంతోషదాయకం. అందుకు కూటమి ప్రభుత్వానికి అభినందనలు, కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు.
ఆయన మహోన్నత సేవలకు గుర్తుగా "భారతరత్న" కూడా ప్రకటించాలని ఈ సందర్భంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి, కేంద్రంలోని "జాతీయ ప్రజాస్వామ్య కూటమి సర్కార్ కు విజ్ఞప్తి చేస్తూ.. ఆ మహనీయునికి 104 వ జయంతి నివాళులు అర్పిస్తున్నాం.
జోహార్ గొప్ప మానవతావాది "దామోదరం సంజీవయ్య" అమర్రహే గొప్ప ప్రజాస్వామికవాది సంజీవయ్య దామోదరం గారు....
దామోదరం సంజీవయ్య జయంతి శుభాకాంక్షలతో
సంగటి మనోహర్ మహాజన్
వ్యవస్థాపక జాతీయ కన్వీనర్,
రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి.




196,197

## సేవ చేస్తూ మనమే ఆనందాన్ని సృష్టించుకోవాలి. ఎస్ .సి .డబ్ల్యూ. ఏ.






**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 14.**సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశములో వక్తలు మాట్లాడుతూ
మన మనసే మన మానసిక రుగ్మతలకు కారణం అని అలాగే మనం ఆలోచించే విధానం మనల్ని ఉన్నత లక్ష్యం వైపు తీసుకు వెళుతుందని, ఎప్పుడూ కూడా పాజిటివ్ థింకింగ్ లో ఉండాలని,
మన ఆలోచన విధానం మన కష్ట సుఖాలకు వేదికగా మారగలదని కావున వృద్దులు వీలయింతవరకు ధ్యానం వైపు, మీకు ఇష్టమైన భగవంతుని స్మరించుకుంటూ,
గురు నిరంతర ధ్యాసతో , గురు స్మరణతో
సుఖ జీవనానికి అలవాటు పడాలని, విశాలమైన ,ప్రకాశవంతమైన సహజమైన మార్గాల వైపు మీరు ప్రయాణించి దానిని మీరు ఆనందకరమైన హృదయాలతో అనుసరించగలగాలని మదన్మోహన్ రెడ్డి తెలియజేశారు.
ప్రముఖ విద్యావేత్త మానసిక విశ్లే షకులు
శ్రీ సుధాకర రెడ్డి ఈనాటికి నిత్య యవ్వనుడిగా అన్ని సీనియర్ సిటిజన్ బృందాలను ఎప్పటికప్పుడు మేలుకొలుపుతూ ,
తిరుపతి సీనియర్ సిటిజెన్ సంక్షేమ సంఘం
తిరుపతి జిల్లా యూనిట్ వారు స్థానిక యూత్
హాస్టల్ నందు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం లో చెప్పారు .ఇంకను రెడ్డి గారు మీ
మాట్లాడుతూ
కుటుంబ సభ్యుల మధ్య పరస్పర అవగాహన
ఆహ్లాద రీతిలో ఉండాలని సూచించారు .
ఆనందం మనమే సృష్టించు కోవాలని
హాస్య భరితంగా వివరించారు ..
వేదిక అలంకరించి వలసిన విశిష్ట అతిథులను సంఘ గౌరవ .సలహా దారులు ఎన్ యస్ రవి ఆహ్వానించారు.
శ్రీ సుస్వర. బదరి నారాయణ మూర్తి గారు వేదపారాయణం చేసారు సంఘ ప్రెసిడెంట్ శ్రీనివాసులు రెడ్డి సభకు అధ్యక్షత వహించి ప్రారంభ ఉపన్యాసంలో సంఘ అవ స్య కతను వివరించారు తూర్పు గోదావరి జిల్లా ప్రెసిడెంట్ మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ వృద్దులు సామాజిక శాస్త్ర వేత్తలని చెబుతూ నేటి సమాజం వృద్ధుల ను సముచిత కార్యదర్శి రామలింగారెడ్డి వృద్దులకు మెరుగైన జీవించే అవకాశాలు
ప్రభుత్వం కల్పి ంచాలని చెబుతూ, దానికోసం అందరి కృషి అవసరమని, వీలైనంత కాలము అనేక కార్యక్రమాలు,
సేవా కార్యక్రమాలు, నిత్యము ఒకరినొకరు పలకరించే విధంగా, గౌరవించే విధముగా, ఆనందకరమైన సంతోషకరమైన ,ఆహ్లాదకరమైన , వాతావరణమును సృష్టించుకోవాలని, ఎవరో ఏమో చేస్తారని ఎప్పుడో చేస్తారని ఎదురు చూడకుండా సుఖ జీవనం కకోసము,ఆనంద జీవనం కోసము, మంచి ప్రణాళికలు సృష్టిస్తున్నామని
మదన్ మోహన్ రెడ్డి చివరిగా తెలియజేశారు అలాగే వందన సమర్పణలో పాల్గొంటూ ఇటువంటి సమావేశాలు నిత్యం జరుగుతూనే ఉండాలి అని తెలియజేస్తూ,వందన సమర్పణ చేశారు .

# ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి





జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప, ఫిబ్రవరి 14 :** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం.. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం కోర్సులకు సంబంధించి మార్చి 1వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుండి 12 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో మొత్తం 64 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు.

అన్ని ప్రయివేటు కళాశాలలను సెన్సిటీవ్ కేంద్రాలుగా గుర్తించి.. ఆయా కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవిన్యూ అధికారులకు సూచించారు.

పరీక్ష ప్రారంభానికి అర్థ గంట ముందు నుండి పరీక్ష పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని, విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష సమయాల్లో విద్యార్థులకు రవాణా వ్యవస్థ అనుకూలంగా ఉండేలా ఉదయం 6 నుండి 8 గంటల మధ్యలో బస్సులను అన్ని రూట్లలో నడపాలని, పరీక్ష పూర్తి అయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఆ సమయాల్లో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడే అవకాశాలు ఎక్కడా లేకుండా జాగ్రత్త వహించాలని, ఈ విషయంలో కళాశాలల యాజమాన్యం, సిబ్బంది అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. ఏ చిన్నపాటి పొరపాట్లు జరిగినా.. సంబంధిత బాద్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీటిని ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులకు, అత్యవసర మందులతో పాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకుని ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.

ఆర్.ఐ.ఓ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. ఈ పరీక్షల కోసం 3 ఫ్లైయింగ్, 5 పెయిర్ల సిట్టింగ్ స్క్వాడ్లను, 64 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 64 మంది డిపార్టుమెంటల్ అధికారులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా.. ముందస్తు చర్యల్లో భాగంగా పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను పూర్తిగా మూసి వేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పరీక్షల నిర్వహణకు రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారం ఎంతైనా అవసరం అని, అందుకోసం సంబందిత శాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు.

సమావేశంలో విద్యాశాఖ, పోలీస్, ఏపీఎస్ ఆర్.టి.సి, విద్యుత్, వైద్య శాఖల అధికారులు పరీక్షల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతోనే మార్పు. ఏకాత్మ అభియాన్ కార్యక్రమం ప్రొద్దుటూరు శ్రీరామచంద్ర మిషన్.







**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ ప్రొద్దుటూరు ఫిబ్రవరి 14.** హార్ట్ ఫుల్ నెస్ సంస్థ మరియు శ్రీరామచంద్ర మిషన్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఏకాత్మ అభియాన్ కార్యక్రమం ప్రొద్దుటూరు రాజుపాలెం అభ్యాసిలు 65 మంది పాల్గొన్నారు. నూతన అభ్యాసిలకు మరియు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ అనేక మందికి ధ్యానం వలన ఉపయోగాలున్నాయి. అలాగే జ్ఞాన పద్ధతులను అవలంబించుకోవడం ద్వారా

మన ప్రవర్తన సత్ప్రవర్తన గా మారి, అంతర్ముఖంగా ఆధ్యాత్మికత వైపు అనుభూతి చెందుతారు, అలాగే మానసిక ఒత్తిడిని జయించే పద్ధతులు

అనేకం ఉంటాయని , ధ్యానం ద్వారా విద్యార్థులకు మంచి సత్ప్రవర్తన క్రమశిక్షణ అలవాటు పడుతాయని,



ఈరోజు కార్యక్రమంలో ధ్యానం వలన ఉపయోగాలు, ధ్యానం చేసే పద్ధతులు, నిర్మలీకరణ గురించి, వివరించారు.



ప్రణామములతో శ్రీరామచంద్ర మిషన్ అభ్యాసిల బృందం కడప జిల్లా.

# తెలుగు టీచర్ ని నియమించండి 10వ తరగతి విద్యార్థులను ఆదుకోండి ఏఐఎస్ఎఫ్



**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, ఫిబ్రవరి 14:**తొట్టంబేడు మండలంలోని ఎగువ సాంబయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు లేని కారణంగా అక్కడ విద్యార్థులు బోధనకు ఆటంకంగా వుందనీ తొట్టంబేడు మండల ఎంఈఓ భారతి కి విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం ఇచ్చారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ తిరుపతి సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిచందు మాట్లాడుతూ అవాస్తవాలతో అక్కడ పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు అని ఆయనని తిరిగి తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు మార్చి 17 నుండి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో వారికి పాఠాలలో వచ్చే డౌట్ లు తీర్చడానికి ఉపాధ్యాయులు అవసరం ఉందని, మిగిలిన తరగతులకు సిలబస్ జరగడం లేదు వారికి వచ్చే నెలలో పరీక్షలు ఉన్నాయి కావున వెంటనే తెలుగు ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయగలరని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది దయచేసి పరిశీలించగలరని వారు తెలిపారు. ఈ కార్ర్యమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హనీ, చరణ్, వేణు, ముని బాబు, భాష తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ అవకతవకలపై విచారణ

**శ్రీకాళహస్తి – పెన్ పవర్, ఫిబ్రవరి 14:**ఎంపెడు గ్రామంలో జరిగిన హౌసింగ్ అవకతవకలపై అధికారులు విచారణ చేపట్టారు. శుక్రవారం విచారణకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ రావు, వారి సిబ్బంది హాజరయ్యారు. గ్రామమునందు టిడిపి నాయకులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి గ్రామస్తులతో కలసి లబ్ధిదారులైన వారి ఇళ్లకు వెళ్లి విచారించగా చాలావరకు పాత ఇళ్లకే బిల్లులు పెట్టి నిధులు స్వాహా చేసినట్టు, ఇళ్లు లేని ఇండ్లకు వేరే వాళ్ళ ఇండ్లు జియో ట్యాగ్ చేసి ఆ నిధులు కూడా గ్రామ వైసీపీ నాయకులు స్వాహా చేసినట్లు లబ్ధిదారులు తెలిపారు. విచారణ బృందం వివరణ మొత్తం తీసుకుని పిడికి తెలుపుతామని వెళ్లారు. గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే ప్రోద్భలంతో అధికారులు అవతవకలకు పాల్పడినట్లు లబ్ధిదారులు తెలుపడంతో అధికారులు ఆ దిశగా విచారణ సాగిస్తున్నారు. ఎంపెడు గ్రామంలో జరిగిన హౌసింగ్ అవకతవకలపై విచారణకు అధికారులు రావడంతో గత ప్రభుత్వం హయాంలో అవకతవకలకు పాల్పడిన అధికారుల్లో వణుకు మొదలైంది. హౌసింగ్‌లో నిధులు స్వాహా చేసిన నాయకులపై అందుకు సహకరించిన అధికారులపై కలెక్టర్, తగు కఠినమైన



చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు లబ్ధిదారులు విచారణకు వచ్చిన అధికారులకు విన్నవించుకున్నారు.



# తెలంగాణ సీఎంకు బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి%ఎ%– పెన్ పవర్, ఫిబ్రవరి 14:**ముక్కంటి బ్రహ్మోత్సవ మహా శివ రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికలు, శివయ్య ప్రసాదాలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన సీఎం కార్యాలయంలో ఉన్న ప్రత్యేక అధికారులకు ఆహ్వాన పత్రికలు అందించి తప్పకుండా శివయ్య బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు.

# జిల్లాలో గ్రామాలు, పట్టణాలను స్వచ్ఛతకు ప్రతీకలుగా తీర్చిదిద్దాలి..!

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- జిల్లాలో "స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్కడప, ఫిబ్రవరి 14 :**

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా జిల్లాలోని గ్రామాలు, పట్టణాలను స్వచ్ఛతకు ప్రతీకలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రతి నెలా 3వ శనివారం చేపట్టే "స్వచ్ఛ దివస్" కార్యాచరణపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, పంచాయతీ అధికారులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విసి ద్వారా పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రా దివస్ గా... నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు.. ఈ నెల మూడవ శనివారం (15వ తేదీ) నాడు అన్ని గ్రామాలు, పట్టణాల్లోని వీధుల్లో, ఇళ్లలో "స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని విధిగా, బాధ్యతగా నిర్వహించాలన్నారు.

స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. దీర్ఘకాలంగా పేరుకుపోయిన.. చెత్తను, డంపింగ్ యార్డులను పూర్తిగా తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. చెత్త కాగితాలు, వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ కాగితలను సంపూర్తిగా తొలగించాలన్నారు. ఈ స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని.. అత్యంత ప్రధాన్యతతో ప్రత్యేకంగా చేపడుతూనే... దైనందిన రోజువారీ క్లినింగ్ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించాలన్నారు. వచ్చే నెల స్వచ్ఛ దివస్ కార్యక్రమంలోగా జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్చాలన్నారు. తేదీ చెత్త పొడిచెత్తను వేరు చేసే గ్రీన్, బ్లూ రంగుల.. ట్విన్ బిన్ పద్ధతిని ఉపయోగించాలన్నారు. ఐవిఆర్ఎస్ సిస్టమ్ ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా.. చర్యలు చేపట్టాలన్నారు.

ఇంటి నుండి సేకరించే వ్యర్థాల నుండి హోం కంపోస్టును తయారు చేసి.. ఇళ్లలోనే కిచెన్ గార్డెన్, హోమ్ గార్డెన్ ద్వారా మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. వ్యర్థాల సెగ్రిగేషన్, ట్విన్ బిన్ సిస్టమ్, డంప్ సైక్లింగ్ పై అవగాహన పెంచే ర్యాలీలు, ఇతర అవగాహన కార్యక్రమాలను ఉదయం 7 గంటల నుండే ప్రారంభించాలన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా.. ఇళ్లతో పాటు.. అన్ని రకాల కార్యాలయాలలో ఆయా కార్యాలయ సిబ్బంది స్వచ్ఛందంగా క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. గ్రామాలు, వార్డుల్లోని వీధుల్లో ఉత్పన్నమయ్యే చెత్తను సేకరించే కార్యక్రమంలో.. కేవలం హరిత రాయబారులు (గ్రీన్ అంబాసిడర్లు) మాత్రమే కాకుండా ప్రజలు కూడా పూర్తిస్థాయి భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే.. ఎన్జీవోలు, అన్ని శాఖల ఉద్యోగులు భాగస్వామ్యాన్ని కూడా ప్రోత్సహించాలన్నారు.

మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన గ్రామాన్ని, మన పట్టణాన్ని స్వచ్ఛతకు ప్రతీకలుగా తీర్చిదిద్దాలన్నారు. అపుడే మన జిల్లాను స్వచ్ఛ జిల్లాగా.., రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా సాధించుకోగలమన్నారు. ఆ మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు గేద్దామని.. పంచాయతీ, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, ప్రజలకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. "స్వచ్ఛ దివస్" లో భాగంగా.. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

సీడీపీవో కృష్ణ మంజరి



**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, ఫిబ్రవరి 14**

పిల్లలకు పౌష్టికాహారం అందించి పోషక లోపాలను అధిగమించాలని సీడీపీవో కృష్ణ మంజరి పిలుపునిచ్చారు. ఏర్పేడు మండలం పాపానాయుడుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాపానాయుడుపేట క్లస్టర్ అంగన్ వాడీ కార్యకర్తలకు పోషణా భీ – పడాయి భీ కార్యక్రమంపై గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల పోషణ, ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి వివరించారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి వారిలో పోషక లోపాలను అధిగమించి ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలి, ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పిల్లలు ఎదుగుదలను గుర్తించి వారికి పోషకాలతో కూడిన ఆహారం అందించే విధంగా అంగన్వాడీలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ మేరకు పిల్లల తల్లులకు పౌష్టిక ఆహారం గురించి అవగాహన కలిగించాలన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని చెప్పారు. ప్రగతి సంస్థ పాపానాయుడుపేట క్లస్టర్ కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం రోజున చుట్టుపక్కల గ్రామాల నుండి బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి బాల్య వివాహాలను జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని బాల్యవివాహాలను అరికట్టడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి, ప్రగతి సిబ్బంది సుమలత, ఏర్పేడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంశీని పక్కాగా బుక్ చేస్తున్నారే

**విజయవాడ, ఫిబ్రవరి 15, పెన్ పవర్:** వల్లభనేని వంశీ అరెస్టుపై టీడీపీ, వైసీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ నేతలు ఖండిస్తుంటే.. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయ్యిందని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. లిస్టులో మరికొందరు ఉన్నట్టు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. కిడ్నాప్, దాడికి సంబంధించిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. వంశీకి నోటీసులు ఇచ్చారు. వంశీని అరెస్టు చేస్తున్నట్టు ఆయన భార్యకు పోలీసులు తెలియజేశారు. అయితే ఈ వ్యవహారంపై వైసీపీ, టీడీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ ఖండించగా.. టీడీపీ నాయకులు సమర్థిస్తున్నారు.'వంశీ అరెస్టును ఖండిస్తున్నాం. ఉపసంహరించుకున్న కేసులో అరెస్ట్ ఏంటి. కక్షపూరిత రాజకీయాలు ఉండకూడదు. ఇలాంటి రాజకీయాలు మంచిది కాదు' అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనకి వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ ప్రత్యక్ష ఉదాహరణ. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు కేసు వెనక్కి తీసుకున్నాడు. అయినా అక్రమంగా వంశీని అరెస్ట్ చేయడమేంటి? వంశీ అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పలువురు వైసీపీ నేతలు స్పష్టం చేశారు'వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైంది. వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగింది. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుంది. వంశీ, అతని అనుచరులు నా ఇంటి పైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నేను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి' అని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం డిమాండ్ చేశారు.వంశీపై కేసులు నమోదు చేసే క్రమంలో పోలీసులు ఆధారాలు క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వంశీపై ఫిర్యాదు చేసిన కిరణ్, సత్య వర్ధన్ కుల ధ్రువీకరణ పత్రాల కావాలంటూ విజయవాడ రూరల్ ఎమ్మార్వోకు విజయవాడ ఏసిపి దామోదర్ లేఖ రాశారు. వల్లభనేని వంశీతో పాటు మరికొందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినందుకు ఫిర్యాదుదారుల కుల ధృవీకరణ పత్రం అవసరం ఏర్పడింది.కేసు విచారణ ముందుకు వెళ్లాలంటే



ఫిర్యాదు దారుల కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అంటున్నారు విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్. ఏసీపీ లేఖతో రెవిన్యూ అధికారులను రామవరప్పాడులోని సత్యవర్ధన్ ఇంటికి వెళ్లారు. అక్కడ తాళాలు వేసి ఉన్నాయి. ఆయన ఫ్యామిలీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. రామవరపాడులో ఇంట్లో ఎవరు అందుబాటులో లేనందున రెవెన్యూ అధికారులు వెనుదిరిగారు.వంశీతోపాటు మరికొందరిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఫిర్యాదుదారుల కమ్యూనిటీ నిర్ధారించాల్సి వుంది. ఇదిలావుండగా వారం రోజులుగా సత్య వర్ధన్‌ను విశాఖపట్నంలో బంధించారు వంశీ అనుచరులు. సత్యవర్ధన్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్యామిలీ సభ్యులు. వర్ధన్ మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వైజాగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వంశీ అనుచరుల నుంచి సత్యవర్ధన్ ను కాపాడారు పోలీసులు.ఇదిలావుండగా పోలీసుల తీరుపై వంశీ లాయర్లు మండిపడ్డారు. గంటకు పైగా కృష్ణలంక పీఎస్ లో వల్లభనేని వంశీ ఉంచి విచారించారు పోలీసులు. ఆయన నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. మరి న్యాయమూర్తి ముందు ఇవాళ వంశీని హాజరుపరుస్తారా లేదా అనేది చూడాలి.

కేసు ఏంటీ..

రెండేళ్ల కిందట గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి జరిగింది. రాళ్లు, కర్రలతో కొందరు దాడికి తెగబడ్డారు. ఓ కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పార్టీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే.. అతన్ని బెదిరించి, కిడ్నాప్ చేసి.. దాడి చేసినట్టు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.

పక్కాగా సెక్షన్లు

వల్లభనేని వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. 140 (1), 308, 351 (3), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ 71వ నిందితుడిగా ఉన్నారు. అయితే పోలీసులు గత నాలుగు గంటలుగా సత్యవర్ధన్ కిడ్నాప్ పైనే ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కోర్టులో అఫడవిట్ ను విత్ డ్రా చేసుకోవడం వెనక ఆయనను బెదిరించారన్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రశ్నిస్తున్నారు. పది లక్షల రూపాయల నగదును కూడా సత్యవర్ధన్ కు ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో వల్లభనేని వంశీతో పాటు మరో ఐదుగురిపైన కూడా కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పెట్టిన కేసులు నాన్ బెయిల్ బుల్ వి ఉండటంతో ఆయనకు బెయిల్ వచ్చే అవకాశాలు ఇప్పట్లో లేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. విశాఖలో ఉన్న సత్యవర్ధన్ ను కూడా విజయవాడకు తీసుకు వచ్చి పటమట పోలీస్ స్టేషన్ లో విచారణ జరుపుతున్నారు. సత్యవర్ధన్ స్టేట్ మెంట్ ను కూడా రికార్డు చేస్తున్నారు. పకడ్బందీగా పోలీసులు ఈ కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో ఇప్పటి వరకూ తమకు చెప్పలేదని వంశీ సతీమణి తెలిపారు. పోలీసులు ఇప్పటి వరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని భార్య పంకజ శ్రీ అన్నారు. అయితే విచారణ ముగిసిన తర్వాత వల్లభనేని వంశీని వైద్య పరీక్షలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో హాజరుపర్చనున్నారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా పోలీసులు 144 సెక్షన్ విధించారు

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రిలాక్స్ మూడ్ లో చంద్రన్న

**విజయవాడ, ఫిబ్రవరి 14,పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాక ముందు ఒకలా ఉంటారు. వచ్చిన తర్వాత మరొకలా వ్యవహరించేవారు. అయితే ఈసారి మాత్రం గత పథ్నాలుగు ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కనిపించని మార్పు చంద్రబాబులో ఇప్పుడు కనిపిస్తుంది. గత పథ్నాలుగేళ్లు చంద్రబాబు నిర్వరామంగా రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. తనకుతానే రాష్ట్రానికి సీఈవోగా ప్రకటించుకున్నారు. ఆయన నాడు ఉంటే సీఎం ఆఫీసులో లేకుంటే జిల్లాల పర్యటనల్లో మరీ లేకపోతే పార్టీ కార్యాలయంలో... ఇలా గడిచేది ఆయన దినచర్య. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా 2014 నుంచి 2019 వరకూ దాదాపు అదే పంథాను కొనసాగించారు. కానీ ఈసారి మాత్రం ఆయనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. రిలాక్స్ మూడ్ లో కనిపిస్తున్నారు. అంటే గతంలో మాదిరిగా అధికారులపై హడావిడి చేయడం కనిపించడం లేదు. ఆకస్మిక తనిఖీలు లేవు.తనను 1995 నాటి ముఖ్యమంత్రిగా చూస్తారని చంద్రబాబు ఆ మధ్య చెప్పినప్పటికీ ఆ విధమైన పోకడలకు ఆయన పోవడం లేదు. ఎంత కష్టపడినా ఇంతేలా అనుకున్నారో? మరి మరో కారణమో తెలియదు కానీ నాటి చంద్రబాబులో ఉన్న ఫైర్ కనిపించడం లేదన్నది ఆయనను దగ్గర నుంచి గమనిస్తున్న నేతలు చెబుతున్నారు. నాడు సెక్రటేరియట్ లో ఎనిమిదన్నర గంటల వరకూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించేవారు. తర్వాత ఎన్టీఆర్ ట్రస్ట్



భవన్ కు వచ్చేవారు. అక్కడ నేతలతో దాదాపు రాత్రి పది గంటల వరకూ చర్చించే వారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? నేతలకూ దూరంగానే... కానీ ఇప్పుడు నేతలతో చర్చించడం పూర్తిగా మానేశారంటున్నారు. ఏదైనా ఎన్నికలుంటే తప్ప ఆ జిల్లా నేతలతోనూ పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలతో సమావేశమవ్వడం లేదు. ఇక ప్రతి శనివారం పార్టీ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లాలనుకున్నా పని వత్తిడితో అన్ని సార్లూ అది సాధ్యం కావడం లేదు. కానీ వీలున్నప్పుడల్లా శనివారం మాత్రం పార్టీ ఆఫీసుకు వెళ్లి కార్యకర్తల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరోవైపు ఆదివారం అయితే ఆయన చాలా రిలాక్స్ గా కనిపిస్తున్నారు. వీలయితే శని, ఆదివారాలు హైదరాబాద్ వెళ్లిపోతారు. మంత్రులకు కూడా ఆదివారాలు ఫ్యామిలీలతో గడపాలని చంద్రబాబు చెప్పడం చూసి ఆయనలో వచ్చిన మార్పుకు సీనియర్ నేతలు విస్తుపోతున్నారు. ఒకనాడు తాను నిద్రపోను.. మిమ్మల్ని నిద్రపోనివ్వననే నినాదం చంద్రబాబు అందిపుచ్చుకున్నారు.అలుపెరగకుండా పనిచేశారు. కానీ 2024 ఎన్నికల తర్వాత మాత్రం ఉదయం పదకొండు లేదా పన్నెండు గంటలకు సచివాలయానికి వస్తారు. తిరిగి ఆరు గంటలకు ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకుంటున్నారు. లోకేష్ చేతికి రాజకీయంగా అందిరావడంతో పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. జిల్లాలో నేతల మధ్య విభేదాలనుకూడా లోకేష్ పరిష్కరిస్తుండటంతో చంద్రబాబుకు పెద్దగా రాజకీయంగా పనిలేకుండా పోయిందంటున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే ఆయన పరిమితమవుతూ తన ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకుంటున్నారని చెబుతున్నారు. మొత్తం మీద 1995 నాటి చంద్రబాబుకు 2025 నాటి చంద్రబాబుకు మధ్య ముప్ఫయి ఏళ్ల తేడా స్పష్టంగా కనిపిస్తుందన్నది పార్టీవర్గాల టాక్.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# గ్రాడ్యేయేట్ ఎన్నికల ప్రచార జోరు

**కాకినాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు.స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు. స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రోజాకు బిగిస్తున్న ఉచ్చు

**తిరుపతి, ఫిబ్రవరి 15, పెన్ పవర్:** ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత



మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. మంత్రిపదవి వచ్చిన తర్వాత... ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. అయితే మంత్రి వర్గ పునర్వ్యస్తీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. దీంతో రోజాకు రానున్న రోజులు కష్టాలు తప్పవని వైసీపీ నేతలే చెబుతున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# నెక్స్ట్ కోడాలేనా

**విజయవాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:** వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ అవుతున్నారు. తాజాగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ తో మరో టాపిక్ ఏపీలో నడుస్తుంది. తర్వాత ఎవరు? తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతంగా ఉన్న కృష్ణా జిల్లాలో వల్లభనేని వంశీ పార్టీని ధిక్కరించి చంద్రబాబు కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా, లోకేష్ పై సయితం అనేక వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఇక వల్లభనేని వంశీపై రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు ఆయనను ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. మరోవైపు వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత నెక్స్ట్ అరెస్ట్ ఆ వైసీపీ నేత వైపు అన్ని వేళ్లూ చూపుతున్నాయి.టీడీపీ టార్గెట్ లో కొడాలి నాని ప్రధానంగా ఉన్నారు. కొడాలి నానిని కూటమి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓడించింది. టీడీపీలో ఎదిగిన కొడాలి నాని తర్వాత వైసీపీలోకి మారిపోయారు. వల్లభనేని వంశీ తరహాలోనే చంద్రబాబు, లోకేష్ ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. దీంతో పాటు అమరావతి రైతులు యాత్రగా బయలుదేరి గుడివాడ కు వచ్చినప్పుడు అక్కడ జరిగిన అల్లర్లతో కూడా ఆయన టీడీపీ అధినాయకత్వానికి కంటగింపుగా తయారయ్యారు. బాలకృష్ణ నుంచి ఎవరినీ వదిలిపెట్టకుండా విమర్శలు చేసే కొడాలి నాని ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి ఎక్కువ సమయం హైదరాబాద్ కే పరిమితమయ్యారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? కార్యకర్తలు, నేతల ఒత్తిడితో... గుడివాడకు అప్పుడప్పుడూ వచ్చిపోతున్నారు. ఆయనపై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. ఆయన అనుచరులను అరెస్ట్ చేశారు. కొడాలి నాని ప్రధాన అనుచరులను ఇటీవల అరెస్ట్ చేయడంతో నాని అరెస్ట్ కూడా త్వరలోనే ఉంటుందని అందరూ భావించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో టీడీపీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వం తొలుత వల్లభనేని వంశీ, కొడాలి నానిలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వారిని అలా వదిలిపెడితే ఎలా ఊరుకుంటామని అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కొడాలి నాని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరుతో టీడీపీ నేతలు కూడా ఆగ్రహంగా ఉన్నారు. కొడాలి నానిని కంట్రోల్ చేయాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతలు చెబుతూనే ఉన్నారు. . ఇప్పుడు వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడంతో నెక్స్ట్ టార్గెట్ కొడాలి నాని అంటూ సోషల్ మీడియాలో హోరెత్తిపోతుంది. కొడాలి నాని కూడా ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉన్నారు. కొడాలి నానిని తొలిసారి ఓడించి ఊపుమీదున్న టీడీపీ నేతలు ఆయనను అరెస్ట్ చేసి తమ సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నారు. వైసీపీ హయాంలో అనేక మంది కొడాలి నాని చేతిలో ఇబ్బదులు పడ్డారు. వారి చేత ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫిర్యాదులు అందిన వెంటనే కొడాలి నానిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. అయితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని టీడీపీ అగ్రనాయకత్వం చెబుతున్నా కొడాలి నానీ గెట్ రెడీ అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# చికెన్ ప్లేస్ లోకి మటన్...

**ఏలూరు, ఫిబ్రవరి 14,పెన్ పవర్:** వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందట.. అలా ఉంది.. ఇప్పుడు బర్డ్‌ఫ్లూ వైరస్ శుభకార్యాలయాలపై ఎఫెక్ట్ పడుతోంది. మహూర్తాలు బాగున్నాయని పెళ్లిలు, ఇతర శుభకార్యక్రమాలు ఎక్కువ పెట్టుకున్నారురర జనాలు. సడెన్‌గా బర్డ్‌ఫ్లూ రావడంతో దాని ఎఫెక్ట్ భోజనాలపై తీవ్రంగా పడిందని అంటున్నారు నిర్వాహకులు. ఇటీవల కాలంలో ప్రతీ వేడుకకు ముక్కలేకుండా ముద్దదిగదని పరిస్థితి నెలకొంది. చాలా మంది నాన్‌వెజ్ వంటకాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు పెళ్లి వేడుక రోజున కేవలం వెజ్ వంటకాలు వడ్డిస్తున్నప్పటికీ ఆ తరువాత జరిపే వేడుకలకు, రిసెప్షన్లకు మాంసాహార వంటకాలు తప్పనిసరి చేస్తున్నారు.బర్డ్ ఫ్లూ పుణ్యమా అని నాన్‌వెజ్ వంటకాల్లో చికెన్ స్థానంలో మటన్ వచ్చి చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల లక్షల్లో కోళ్లు మృత్యువాతపడడం, బర్డ్‌ఫ్లూ వైరస్ చాలా వేగంగా వ్యాప్తి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టడి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వైరస్ ప్రభావం లేదని చెబుతున్నా జనం భయం మాత్రం పోలేదు. ఈ క్రమంలోనే చికెన్, కోడిగుడ్లు అమ్మకాలు పడిపోతున్నాయి. అంతే కాదు పంక్షన్ల మెనూ నుంచి చికెన్ ఐటెం తీసేసి దాని స్థానంలో మటన్ చేర్చుతున్నారు. దీంతో ఒక్కసారిగా ఖర్చు భారీగా పెరగడంతో లబోదిబో మంటున్నారు నిర్వాహకులు. కిలో చికెన్ రూ.250 అదే కిలో మటన్ ధర 800 పైమాటే.. వైరస్ ఉన్నందున మెనూ మార్చాల్సిన పరిస్థితి వచ్చిందని అంటున్నారు. దీని బట్టి ఒక్కో కిలోకు సుమారు రూ.500 అదనంగా ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా పంక్షన్లలో చికెన్‌లోనే మూడు నాలుగు రకాల ఐటెమ్స్ పెట్టి కేవలం కర్రీ వరకు మటన్ వండుతుంటారు. ఇప్పుడు మొత్తం మటన్ వండాల్సి వస్తోంది. మటన్ బిర్యానీ వంటి ఐటెం చేయించడంతో ఖర్చు పెరిగిపోతుందంటున్నారు. మరికొన్ని పంక్షన్లలో ఫిష్‌కు ప్రాధాన్యనిస్తున్నారు. దీని వల్ల కూడా ఖర్చు భారీగా పెరిగిపోయిన పరిస్థితి. ఒక కిలో ఫిష్ రూ.300 నుంచి రూ.500 వరకు ఉండడంతో ఫిష్ వంటకాలు చేయించాలన్నా అదనపు ఖర్చు అవుతోంది. బయట తప్పక తినాల్సిన పరిస్థితుల్లో ఎక్కువ శాతం మంది విజిటేరియన్ భోజనానికే ప్రాధాన్యతనిస్తారు. అయితే మాంసాహార ప్రియులు మాత్రం మటన్, ఫిష్‌లతో చేసిన ఐటెమ్స్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెబుతున్నారు. తీరా తినేశాక బిల్లు చూసి ఘొల్లుమనే పరిస్థితి ఉంటుందని చెప్పుకుంటున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## విజేతకు రూ. 20 కోట్లు.. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్ మనీ వివరాలు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్ మనీ వివరాలను ఐసీసీ శుక్రవారం (ఫిబ్రవరి 14) వెల్లడించింది. పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో గెలిచిన జట్టు భారీ మొత్తం అందుకోనుంది. విజేతగా నిలిచిన జట్టుకు %వి%2.24 మిలియన్లు ప్రైజ్ మనీ దక్కనుంది. భారత కరెన్సీలో ఇది అక్షరాలా రూ.20.8 కోట్ల రూపాయాలు. చివరిసారిగా జరిగిన 2017 ఎడిషన్ కంటే 53 శాతం టోర్నీ ప్రైజ్ మనీ పెరగడం విశేషం. రన్నరప్ గా నిలిచిన జట్టుకు 1.12 మిలియన్లు (రూ. 10.4 కోట్లు) అందజేస్తారు. సెమీఫైనల్ లో ఓడిపోయిన జట్లకు రూ. 5.20 కోట్లు.. గ్రూప్ దశలో గెలిచిన ప్రతి గెలుపుకు రూ. 29.5 లక్షలు లభిస్తాయి. ఐదవ, ఆరవ స్థానంలో నిలిచిన జట్లకు రూ.3.04 కోట్లు.. ఏడవ, ఎనిమిదవ స్థానంలో నిలిచిన జట్లకు రూ. 1.21 కోట్లు ప్రైజ్ మనీ దక్కుతుంది. 1996 తర్వాత పాకిస్తాన్ ఐసీసీ ఈవెంట్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 19 నుంచి జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటాయి.

నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ-ఫైనల్‌కు చేరుకుంటాయి. వన్డే ఫార్మాట్ లో టాప్ 8 జట్లు ఆడే ఈ టోర్నీపై భారీ హైప్ నెలకొంది. తొమ్మిదో ఎడిషన్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు జరుగుతుంది. పాకిస్తాన్,దుబాయ్ వేదికలుగా ఈ మెగా టోర్నీ జరగనుంది. పాకిస్థాన్ లోని లాహెూర్, కరాచీ, రావల్పిండి ఎనిమిది జట్లు ఆడే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

భారత జట్టు పాల్గొనే మ్యాచ్‌లు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. ఈ మెగా టోర్నీ కోసం పాకిస్థాన్, భారత్ జట్లు తప్ప మిగిలిన దేశాలు తన స్క్వాడ్ లను ప్రకటించాయి. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ గ్రూప్ ఏ లో ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్ బి లో ఉన్నాయి.

**మార్చి 4: సెమీ-ఫైనల్ 1 (దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్)**

**మార్చి 5:సెమీ-ఫైనల్ 2 (గడాఫీ స్టేడియం, లాహెూర్)**

**మార్చి 9: ఫైనల్ (గడాఫీ స్టేడియం, లాహెూర్)**

## వన్డేల్లో బాబర్ వండర్.. కోహ్లీని వెనక్కి నెట్టి ప్రపంచ రికార్డ్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ లో ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ముఖ్యంగా పరిమిత ఓవర్ల క్రికెట్ లో దాదాపు సగం రికార్డులు విరాట్ తన ఖాతాలో వేసుకున్నాడు. సచిన్ రికార్డ్స్ ఒకొక్కటిగా బ్రేక్ చేస్తూ ఆల్ టైం బెస్ట్ బ్యాటర్ గా ముందకెళ్తున్నాడు. అయితే సమీప భవిష్యత్తులో కోహ్లీ రికార్డ్స్ బ్రేక్ చేయడం బాబర్ అజామ్ కే సాధ్యమని ఇప్పటికీ చాలామంది క్రికెట్ ఫ్యాన్స్, ఎక్స్ పర్ట్స్ భావిస్తున్నారు. ఇందులో భాగంగా కోహ్లీని వెనక్కి నెట్టి వన్డేల్లో బాబర్ ఆల్ టైం రికార్డ్ ను ఒకటి నెలకొల్పాడు. ట్రై-సిరీస్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బాబర్ అజామ్ 34 బంతుల్లో 29 పరుగులు పరుగులు చేశాడు. ఈ క్రమంలో వన్డేల్లో అత్యంత వేగంగా 6000 పరుగుల మైలురాయిని అందుకున్న ఆటగాడిగా మాజీ సౌతాఫ్రికా బ్యాటర్ హషీమ్ ఆమ్లా రికార్డ్ ను సమం చేశాడు. రెండో స్థానంలో కొనసాగుతున్న కోహ్లీని బాబర్ వెనక్కి నెట్టి ఈ ఘనత సాధించడం విశేషం. విరాట్ కోహ్లీకి వన్డేల్లో 6,000 పరుగులు చేయడానికి 136 ఇన్నింగ్స్‌లు తీసుకోగా.. బాబర్, ఆమ్లాకు 123 ఇన్నింగ్స్ లే అవసరమయ్యాయి. విలియంసన్, వార్నర్ 139 ఇన్నింగ్స్ ల్లో 6000 పరుగులు పూర్తి చేసుకొని నాలుగో స్థానంలో నిలిచారు.

బాబర్ ఇటీవలే పెద్దగా ఫామ్ లో లేకపోయినా అతను వరల్డ్ రికార్డ్ సమం చేయడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న ట్రై సిరీస్ లో తొలి మూడు వన్డేల్లో వరుసగా 10,23,29 పరుగులు చేసి విఫలమయ్యాడు. చివరిసారిగా బాబర్ 2023 లో నేపాల్ పై వన్డేల్లో సెంచరీ చేశాడు. ఆ తర్వాత ఆసియా కప్, వరల్డ్ కప్ లో విఫలమయ్యాడు. దీంతో క్రమంగా బాబర్ ఫామ్ దిగజారుతూ వస్తుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేస్తున్న న్యూజిలాండ్ 30 ఓవర్లలో 120 పరుగులు చేసింది. క్రీజ్ లో మొహమ్మద్ రిజ్వాన్(33), సల్మాన్ అఘా (31) ఉన్నారు.

## ఛాంపియన్స్ ట్రోఫీ కాదు.. గాయాల ట్రోఫీ: మెగా టోర్నీ నుంచి మరొకరు ఔట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో ఆటగాళ్లను గాయాలు వేధిస్తున్నాయి. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లకు ఈ టోర్నీ బ్యాడ్ లక్ అనే చెప్పాలి. అరడజను మంది స్టార్ ఫాస్ట్ బౌలర్లు గాయాల కారణంగా ఈ మెగా టోర్నీకి దూరమయ్యారు. తాజాగా ఈ లిస్టులో మరొక యువ పేసర్ చేరాడు. న్యూజిలాండ్ యువ ఫాస్ట్ బౌలర్ బెన్ సియర్స్ తొడ కండరాల గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తానికి దూరమయ్యాడు. న్యూజిలాండ్ క్రికెట్ సియర్స్ స్థానంలో జాకబ్ డఫీని ఎంపిక చేసింది."బుధవారం కరాచీలో జట్టు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో సియర్స్ ఎడమ తొడకు గాయమై నొప్పితో విలవిల్లాడాడు. ఆ తర్వాత చేసిన స్కాన్‌లో గాయం అయినట్టు తేలింది. అతనికి రెండు వారాల రెస్ట్ ఇవ్వాలని డాక్టర్లు సూచించారు". అని న్యూజిలాండ్ క్రికెట్ ఒక ప్రకటనలో తెలిపింది. "బెన్ పట్ల గాయం బాధిస్తుంది. చివరి నిమిషంలో ప్రధాన ఈవెంట్ నుండి దూరం కావడం ఎప్పుడూ బాధను కలిగిస్తుంది. ఎందుకంటే ఇది అతనికి మొదటి ప్రధాన ఐసీసీ టోర్నీ". అని ప్రధాన కోచ్ గ్యారీ స్టీడ్ అన్నారు. సియర్స్ వన్డే ట్రై-సిరీస్ లో ఒక మ్యాచ్ ఆడాడు. నేడు పాకిస్థాన్ తో జరగబోయే ఫైనల్ కు దూరం కానున్నాడు. ఫిబ్రవరి 19న పాకిస్థాన్‌తో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ తలపడుతుంది. కరాచీ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇదే గ్రూప్ లో భారత్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. ఈ మెగా టోర్నీకి ఈ మెగా టోర్నీకి న్యూజిలాండ్ పేస్ బౌలింగ్ నే నమ్ముకుంది. ఆసియాలో జరగనున్న ఈ టోర్నీలో ఏకంగా ఐదుగురు ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేసింది. నాథన్ స్మిత్ , మాట్ హెన్రీయర్స్, లాక్ హెన్రీయర్స్, లాక్ ఓ రూర్కే,జాకబ్ డఫీ లాంటి పేస్ దళంతో బరిలోకి దిగుతుంది. వీరికి ఆల్ రౌండర్లు కెప్టెన్ సాంట్నర్ తో పాటు మైఖేల్ బ్రేస్‌వెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర బంతితో రాణించేందుకు సిద్ధంగా ఉన్నారు.

**న్యూజిలాండ్ జట్టు:**

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, విల్ ఓ'రూర్క్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, జాకబ్ డఫీ, నాథన్ స్మిత్, కేన్ విలియంసన్, విల్ యంగ్

## కింగ్ డమ్ భాగ్యంకి బంపరాఫరే..!



సన్నీ లియోన్ ట్రెండింగ్ క్లిక్‌ల అందం





కంగనా శర్మ ఇన్‌స్టాగ్రామ్ గ్లో-అప్: విజువల్ స్టైల్ అటెయిర్

టాలీవుడ్ లో హీరోయిన్స్ కొరత ఏంటన్నది అందరికీ తెలిసిందే. ఒకటి రెండు హిట్లు పడితే చాలు వరుస ఛాన్సులు వస్తాయి. ఐతే ఒక్క ఫ్లాప్ పడితే మాత్రం మళ్లీ ఛాన్స్ లు రావాలంటే చాలా కష్టం. ఐతే ఇప్పుడు ఆ సీన్ మారింది. ఫ్లాపులు వచ్చినా కూడా కొందరికి అవకాశాలు వస్తున్నాయి. ఆ లిస్ట్ లో మొదటి వరుసలో ఉంది ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బోర్స్. బాలీవుడ్ లో సినిమా చేసి ఆ క్రేజ్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చింది అమ్మడు. మాస్ మహరాజ్ రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్ లో వచ్చిన మిస్టర్ బచ్చన్ తో పరిచయమైంది భాగ్య శ్రీ. ఆ సినిమా రిజల్ట్ తేడా కొట్టినా అమ్మడికి తెలుగు ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు.

స్టార్ హీరోయిన్ మెటీరియల్ అనిపించిన భాగ్య శ్రీ నెక్ట్స్ రాబోయే సినిమాలతో అదరగొట్టబోతుంది. ప్రస్తుతం అమ్మడు విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమాలో నటిస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ రీసెంట్ గా రిలీజ్ కాగా దానికి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. విజయ్ దేవరకొండ కూడా చాలా కసితో ఈ సినిమా చేసినట్టు అర్థమవుతుంది.

అలాంటి సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. కింగ్ డమ్ ఛాన్స్ అమ్మడికి నిజంగానే లక్కీ అని చెప్పొచ్చు.గౌతం తిన్ననూరి సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు వెయిట్ ఎక్కువ ఉంటుంది. మళ్లీ రావా సినిమా లవ్ స్టోరీ అందులో ఆకాంక్ష సింగ్ కి మంచి రోల్ ఇచ్చాడు. జెర్సీలో కూడా అంతే.. ఇప్పుడు కింగ్ డమ్ విజయ్ దేవరకొండ కథ అయినా అందులో తప్పకుండా భాగ్య శ్రీకి మంచి ప్రాముఖ్యత ఉన్న రోల్ ఉంటుందని అంటున్నారు. పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్స్ అంటే కేవలం సాంగ్స్ కోసమే అన్నట్టు కాకుండా కథలో భాగం అయ్యేలా ఉండాల్సి ఉంటుంది.కింగ్ డమ్ లో భాగ్య శ్రీ రోల్ ఎలా ఉంటుంది. ఈ సినిమా ఆమె కెరీర్ కు ఎలా హెల్ప్ అవుతుంది అన్నది చూడాలి. ఇక ఈ సినిమాతో పాటుగా దుల్కర్ సల్మాన్ కాంతతో పాటుగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ సినిమాలో కూడా అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలు అన్నీ వర్క్ అవుట్ అయితే మాత్రం భాగ్య శ్రీ టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com